# నందిగుడా పరిధిలో ఘనంగా సమ్మక్క–సారక్క జాతర

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి25 (ప్రజా జ్యోతి)**

కాగజ్ నగర్ మండలం నందిగుడా గ్రామ పరిధిలోని పెద్ద వాగు సమీపంలో ఎస్పీఎం పంప్ హౌస్ వద్ద నిర్వహిస్తున్న సమ్మక్క-సారక్క జాతర భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతోంది. జాతర సందర్భంగా డప్పు వాయిద్యాల మ్రోగింపులతో శివసత్తుల కోలాహలం నెలకొని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా భక్తులు తమ కుటుంబ సంక్షేమం, పంటల పుష్టి, ఆరోగ్య క్షేమం కోసం అమ్మవారికి మొక్కులు చెల్లించి బంగారం (బెల్లం)ను గద్దెపై సమర్పించారు. బుధవారం కావడంతో గద్దెల వద్దకు భక్తులు ఉదయం నుంచే భారీగా చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో పరిసర ప్రాంతాలు భక్తిశ్రద్ధతో మార్మోగాయి. జాతర నిర్వహణపై జాతర కమిటీ అధ్యక్షులు తుమ్మ రమేష్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. తాగునీరు, దర్శన సౌకర్యాలు, క్యూలైన్లు, శాంతి భద్రతల పరంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.






# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మైనర్ డ్రైవింగ్ చేయరాదు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న యువతీలు, మహిళలు

"అరైవ్ అలైవ్" లో భాగంగా స్థానిక డైట్ కళాశాల మైదానం లో ముగ్గుల పోటీలు

విభిన్న రకాల ట్రాఫిక్ నియమ నిబంధనలతో ముగ్గుల పోటీల లో పాల్గొన్న యువతులు

విజేతలుగా నిలిచిన మొదటి ఎనిమిది మందికి హెల్మెట్ బహుమతి, ప్రశంసా పత్రం అందజేత

పాల్గొన్న 150 యువతులకు అతిధులచే ప్రశంసా పత్రాలు అందజేత

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ లాంటివి చేయకూడదని సూచనలు




06


**మంచిర్యాలరూరల్ జనవరి25(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లకు జరగనున్న ఎన్నికలు రాజకీయ పార్టీలకు పరీక్షగా మారుతున్నాయి.అధికార కాంగ్రెస్‌తో పాటు విపక్షాలు బీఆర్ఎస్,బీజేపీ పార్టీల్లో కార్పొరేటర్ టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది."మాకు అంటే మాకు టికెట్ ఖరారు చేయాలి"అంటూ ఆశావహులు జిల్లా నాయకుల తలుపులు తడుపుతూ,నియోజకవర్గ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కనిపిస్తున్నారు. టికెట్ల ఖరారు కాకముందే ఒకే పార్టీలో ఇద్దరు, ముగ్గురు నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఓటు అభ్యర్థించడం పార్టీల్లో గందరగోళాన్ని మరింత పెంచుతోంది. ఎవరు అధికారిక అభ్యర్థో, ఎవరు కేవలం ఆశావహుడో అన్న స్పష్టత లేకుండా ప్రజల్లోకి వెళ్లడం పార్టీ క్రమశిక్షణపై ప్రశ్నలు లేపుతోంది. ఇది ఎన్నికల వ్యూహమా?లేక నాయకత్వ వైఫల్యమా?అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.






# ప్రధాన పార్టీల్లో టికెట్స్ రగడ?


06


# బిజెపిలో చేరిన పలువురు

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి):**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 58 వ డివిజన్ లో మాజీ కౌన్సిలర్ బోట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో నూతనంగా పలువురు యువకులు ఆదివారం చేరారు. అలాగే మహిళలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంచిర్యాల కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ గా చేయాలంటే కేవలం బీజేపీ తోనే సాధ్యం కనుక బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని రఘునాద్ ఈ సందర్భంగా కోరారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని కార్పొరేషన్ లో బీజేపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయం అని అన్నారు.



# ఆదివాసి గిరిజనుల సాంప్రదా యాలకు ప్రతీక నాగోబా పూజలు





- ఈ సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు కూడా అందిం చాలి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 25, (ప్రజా జ్యోతి):** దేశంలో రెండవ అతిపెద్ద గిరిజ నుల జాతర సందర్భంగా ఇంద్ర వెల్లి మండలం కెస్లాపూర్ లోని నాగోబా ఆలయం లో జరిగే పూజలు ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతోందని, వీటిని భా వితరాలకు కూడా అందించాల ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకట య్య పిలుపునిచ్చారు. ఆది లాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మం డలంలోని కేస్లాపూర్ లో ప్రసి ద్ధ పుణ్యక్షేత్రం నాగోబాదేవాల యాన్ని సందర్శించి నాగోబా దే వతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మ న్ బక్కి వెంకటయ్య తో పాటు, కమీషన్ సభ్యులు కుస్రం నీలా దేవి, రేణికుంట్ల ప్రవీణ్, లక్ష్మీ నాయరణ, రాంబాబు నాయ క్, జిల్లా శంకర్ లు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకు న్న చైర్మన్ వెంకటయ్య తో పా టు బృందం సభ్యులని ఆలయ కమిటీ సభ్యులు సంస్కృతి సంప్రదాయ బద్ధంగా ఆస్వానిం చారు. అనంతరం గర్భాల యంలో నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్ర జలంతా సుఖసంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుం డాలని ప్రార్థించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, ఆది వాసీ గిరిజనుల సంప్ర దాయా లకు ప్రతీకగా నిలిచిన కేస్లా పూర్ నాగోబా క్షేత్రం విశిష్టత అపూర్వమని పేర్కొన్నారు.ఐఅనంతరం ఆలయ కమిటీ స భ్యులు కమీషన్ చైర్మన్ వెం కటయ్యని, సభ్యులను శా లు వాలతో ఘణంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఓటు వేయకపోతే ప్రశ్నించే నై తికత కోల్పోతారు




### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 25, (ప్రజా జ్యోతి):** ప్రలోభాలకు లోనై లేదా ఓటు వేయకుండా ఉంటే ప్రజాస్వా మ్యంలో ప్రశ్నించే నైతిక హక్కు ను కోల్పోతారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మంది రంలో నిర్వహించిన 16వ జా తీయ ఓటరు దినోత్సవం కార్య క్రమంలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ఓటు అనేది ప్రతి పౌ రుని ప్రాథమిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హ క్కును తప్పనిసరిగా వినియో గించుకోవాలని పిలుపు నిచ్చా రు. ఓటు వేయకపోతే పాలకు లను ప్రశ్నించే హక్కు నైతికంగా ఉండదని పేర్కొన్నారు. ఓటర్ల ను ప్రలోభపెట్టడం ఎన్నికల ని బంధనలకు విరుద్ధమని, ఇ లాంటి చర్యలను అరికట్టేందు కు అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలి పారు. ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలని కోరా రు. రాబోయే మున్సిపల్ ఎన్ని కలు బ్యాలెట్ విధానంలో నిర్వ హించబడతాయని, ప్రతి అర్హు డైన ఓటరు విధిగా ఓటు హ క్కును వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒ క్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని, ప్రస్తు తం ఓటరు నమోదు ప్రక్రియ చాలా సులభంగా ఉందని తె లిపారు.అనంతరం ఓటర్ దినో త్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చే శారు. సీనియర్ ఓటర్, నూత న ఓటర్ లను శాలువాలతో స త్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు ప్రశంషా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి జిల్లా పరిషత్ సమావేశ మందిరం వరకు ఓట రు చైతన్య ర్యాలీని కలెక్టర్ ప్రా రంభించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీఓ స్రవంతి, డీఎస్పీ జీ వన్ రెడ్డి, డీఈఓ జాదవ్ గణే ష్, డివైఎస్ఓ జక్కుల శ్రీనివా స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ఓటు వజ్రాయుధం

### ఘనంగా 16 వ జాతీయ ఓటరు దినోత్సవం

**నేరడిగొండ జనవరి 25( ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుమారి గ్రామంలో ఈరోజు 16 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కుమారి గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును మార్చే వజ్రాయుధం ఓటు అని నచ్చని ప్రభుత్వాన్ని ఐదేళ్లకోసారి మార్చేందుకు నమ్మిన పాలకులను నిలబెట్టేందుకు రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన అధికారమిది. కానీ ఓటు వేసేందుకు చాలామంది ఆసక్తి చూపడం లేదు. నేనొక్కడిని వేయకుంటే ఏమవుతుంది.అనుకుంటే అసమర్థులు రాజమేలుతారు. అని 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి. అని తెలియజేశారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ లిఆడెపు రవి మాట్లాడుతూ, ఓటరు ప్రతిజ్ఞ ఓటున జన్మహక్కు నా ఓటు నా బాధ్యత అని 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటర్ నమోదు జాబితాలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, వార్డు సభ్యులు, గ్రామస్తులు దొరికి మురళి గౌడ్, పోతరెడ్డి, లస్మన్న,సీతన్న.కారోబార్ రాజు, ఉషాన్న, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాత ఎల్లాపూర్ లో ప్రజలకుఉచిత ప్రమాద బీమా లేబర్ కార్డుల జారీ

### సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి





**ఖానాపూర్ జనవరి 25 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పేద ప్రజలకు ఉచిత ప్రమాద బీమా లేబర్, రైతు గుర్తింపు కార్డులను గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారుఈ మేరకు గ్రామ ప్రజలు తమ తమ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్ బుక్ జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ బ్యాంకు పాస్ బుక్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకొని గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మీసేవ సెంటర్ సిబ్బందిని సంప్రదించలని కోరారు ఇటీవల గ్రామంలో నిరుపేద మరణించడం ఆయనకు ఎలాంటి ప్రమాద బీమా గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ఆ కుటుంబం ఇన్సూరెన్స్ రాక నష్టపోయిన వైనం తనను కలచి వేసిందని అందుకే మీసేవ సెంటర్‌ను గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసి సౌకర్యం కల్పిస్తున్న దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి కోరారు

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు సామాన్యుడి ఆయుధం



ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్,జనవరి 25 (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు సామాన్యుడి శక్తివంతమైన ఆ యుధమని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మర్మా ట్ అన్నారు. ఆదివారం 11వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసిల్దార్ ప్రవీణ్, సి.ఐ. ప్రసాద్ లతో కలి సి కొమురం భీం కాంప్లెక్స్ నుం డి పాత బస్టాండ్ వరకు నిర్వ హించిన ర్యాలీలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హ క్కు సామాన్యుడి ఆయుధమ ని, ఓటు హక్కు సమర్థవంతం గా వినియోగించడం ద్వారా ఎన్నుకొని, అభివృద్ధి సాధించ వచ్చని తెలిపారు. ఓటు హ



క్కు గల ప్రతి ఒక్కరూ ఎన్నిక లలో వినియోగించు కోవాలని, అభివృ ద్ధికి, ప్రజా సంక్షేమానికి పాటు పడే నాయకత్వాన్ని ఎ న్నుకోవాలని తెలిపారు. నగ దు, మద్యం, కానుకలు వంటి ఎలాంటి ప్రలోభాలకు లొంగి పోకుండా నిర్భయంగా, స్వేచ్ఛ గా, నిష్పక్షపాతంగా ఎన్నికల లో వినియో గించు కోవాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితా లో తమ వివ రాలు నమోదు చేసుకుని పొం దాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చెత్త తొలగింపు

**బోథ్, జనవరి 25 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రేపు నిర్వహించుకొనబోయే గణతంత్ర దినోత్సవ పండుగ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ సూచనల మేరకు, ఉప సర్పంచ్ పుండ్రు విజయ రాజా రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో పేరుకుపోయిన చెత్త, చెదారం తొలగింపు, పాఠశాల లోని మైదానాన్ని పూర్తిగా పరిశు భ్రంగా చేశారు. అలాగే నీరు సరఫరా అయ్యే విధంగా నల్లాలను బిగించారు. ఈ కార్యక్రమానికి పి ఎ సి ఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్ చెత్త చెదారం తొలగింపు కు జేసీబీ ని



అందించి తన ఉదాహరణకు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ రహీమ్, కాంగ్రెస్ యువ నాయకులు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి, ఒకటవ వార్డు సభ్యుడు సోహెల్, మాజీ వార్డు సభ్యుడు నల్ల గంగయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ అభివృద్ధికి కృ షి చేస్తా

- అంబెద్కర్ కల్పించిన రిజర్వే షన్ తోనే ఎమ్మెల్యే అయ్యాను
- దళితుల అభివృద్ధి కొరకు దళి తబస్తీ, దళితబంధు పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది
- సంఘ భవన నిర్మాణానికి భూ మిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**తలమడుగు, జనవరి 25, (ప్రజా జ్యోతి):** తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో మాల సంక్షేమ సంఘ భవన నిర్మాణా నికి ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా హాజరయి రూ. 10 లక్ష లతో నిర్మించనున్న భవనానికి భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఎమ్మెల్యే అనిల్ జాద వ్ మాట్లాడుతూ అంబెద్కర్ పౌరులకు కల్పించిన రిజర్వేష న్, ఓటు హక్కుతోనే ఈరోజు తాను ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. ఆనాడు బాబా సా హెబ్ అంబెద్కర్ దేశం గురించి ఆలోచించి రిజర్వేషన్లు, పౌరు ల హక్కులు లేక ఏమైపోయే వాల్లో ఏమో అని అన్నారు. అందరం కలిసి డా. బాబా సా హెబ్ అంబెద్కర్ ఆశయాలను సాధిద్దామని అన్నారు. వెనుక



బడిన ఎస్సిలను అభివృద్ధి చే యాలనే ఆలోచనలో తెలంగా ణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబస్తీ పథకం కింద 3 ఎక రాలు, దళితబంధు పథకంతో రూ. 10 లక్షలు సహాయం చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు నం దించారన్నారు. ఈ కార్యక్రమం లో మాల సంక్షేమ సంఘం స భ్యులు, బీఆర్ఎస్ పార్టీ నా యకులు తదితరులు పాల్గొ న్నారు.





# ఖానాపూర్ లోజాతీయ ఓటు హక్కు దినోత్సవ ర్యాలీ

**ఖానాపూర్ జనవరి 25 (ప్రజా జ్యోతి ) :** జాతీయ ఓటుకు దినోత్సవ సందర్భంగా జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం రాలి నిర్వహించారు ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్వో సుజాత రెడ్డి మాట్లాడుతూ 16 ఓటు దినోత్సవాన్ని ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగా క్రమాన్ని తెలుసుకొని ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో అందరికీ ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తహసిల్ఆర్ ఐలు నగేష్, సత్యనారాయణ అంగన్వాడి ఉపాధ్యా యులు విద్యార్థులు పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు

# పెంబి మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ జేఏసీ కమిటీ

**ఖానాపూర్ జనవరి 25( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రజా ప్రభుత్వం ద్వారా 200 కోట్లతో మంజూరైన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉట్నూర్ లో కాకుండా ఖానాపూర్ లోనే ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా ఖానాపూర్లో అఖిలపక్ష కమిటీ ఏర్పడింది ఈ మేరకు ఆదివారం పెంబి మండల కేంద్రంలో జేఏసీ ఏర్పాటు చేసుకొని స్కూల్ నిర్మాణం ఖానాపూర్ లోనే చేయాలని పోరాటానికి సిద్ధమవుతున్నారు అధ్యక్షులుగా సల్ల నరేందర్ రెడ్డి కార్యదర్శిగా గుగ్గిళ్ళ రాజేందర్ ఇప్పుడు నువ్వు చూడబోయేది మచ్చ కంటే లక్ష్మణ్ రాజబాబు గోవిందు సుదర్శన్ నరేష్ శ్రీకాంత్ కృష్ణారెడ్డి తో పాటు పలువురు సభ్యులు ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటు చేసుకున్నారు భవిష్యత్తు కార్యక్రమాన్ని త్వరలో నిర్ణయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ కంది

సీయంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ



**ఆదిలాబాద్ టౌన్, జనవరి 25, (ప్రజా జ్యోతి):** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభు త్వం పని చేస్తుందని ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహా య నిధి నుండి వచ్చిన ఆర్థిక సహాయం చెక్కులను ఆదివా రం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో ఆయన ల బ్దిదారులకు అందించారు. మొ త్తం 5 లక్షల 35 వేల 5వంద ల విలువ గల 15 చెక్కులను పంపిణీ చేసారు. సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్ర త్యేక కౌంటర్ ఏర్పాటు చేశా మని,ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు. తన క్యాంపు కార్యాలయం ద్వారా ఇప్పటి వరకు 2 కోట్ల 38 లక్షల విలువ గల సీ యం ఆర్ ఎఫ్ చెక్కులు అందించి నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సం తోష్ రావు , డీసీసీబీ మాజీ చై ర్మన్ అడ్డి భోజరెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రె స్ రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రా వు, కొండా గంగాధర్ , కోలా న ర్సింలు, అల్లేట్టి నాగన్న, సు ధాకర్ గౌడ్, గణపతి రెడ్డి, ర వీందర్ రెడ్డి,షకీల్, అశోక్ రెడ్డి మల్లారెడ్డి, రకేష్ రెడ్డి, ప్రభాకర్, వేణుగోపాల్, శివప్రసాద్, సం టెన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ ఐ ని సన్మానించి న కాంగ్రెస్ పార్టీ నాయకులు




**ఇచ్చోడ, జనవరి 25, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల పోలీస్ స్టేషన్ లో కొత్తగా ఎస్సై బాధ్య తలు తీసుకున్న జి. రమేష్ ని ఇచ్చోడ మండల కాంగ్రెస్ నా యకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా ఎస్ ఐ ని శాలువాలు కప్పి సన్మానించినారు. అనం తరం ఇచ్చోడ మండలంలో కొత్తగా ఏఎస్ ఐ గా పదవి బా ధ్యతలు స్వీకరించిన కైసర్ ని మద్యాపురుకంగా కలిసి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కళ్లెం నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చవాన్ శేష రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి భీం రెడ్డి, బోత్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు ముస్తఫా,పిఎసిఎస్ మాజీ ఉపాధ్యక్షులు బద్దం పు రుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోపుల శివకుమార్, దుబార్ పేట్ స ర్పంచ్ విట్టల్, సాత్ నెంబర్ పంచాయతీ మాజీ సర్పంచ్ రాందాస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, మండల మైనారిటీ చై ర్మన్,మాజీ ఎంపిటిసి రషీద్, మాజీ సర్పంచ్ షబ్బీర్, అడేగా మ (కే) వార్డ్ మెంబర్ ఆశన్న, సోన్ పల్లి నాయకులు ఈశ్వర్, నర్సాపూర్ నాయకులు వినా యక్, షఫీ హైమద్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చోడ లో ఆరే మరాఠి సంఘం కార్యాలయం



## ప్రారంభోత్సవం చేసిన నేతలు

**ఇచ్చోడ, జనవరి 25, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఆరే మరాఠి సంఘం కార్యాలయాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యాలయా న్ని ఆదివారం ఆ సంఘం నేత లు ఘనంగా ప్రారంభించారు. అడెగామా(బి) రోడ్డులో ఏర్పా టు చేసుకున్న సంఘం కార్యా లయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి ప్రారంభించారు. కుల సంఘం పెద్దలు రిబ్బన్ కట్ చే సి కార్యాలయాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఆరే మరాఠి సంఘం ఇచ్చోడ అధ్య క్షులు సాయికిరణ్ జాధవ్, ఉ పాధ్యక్షులు పాన్పట్టే సుభాష్, అశోక్ భోస్లే, పరమేశ్వర్ షిందే, తానాజీ థోరే, జనరల్ సెక్రటరీ పొడే అనిల్, కోశాధికారులు గై క్వాడ్ జ్ఞానేశ్వర్, మెండల్కర్ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ చం ద్రకాంత్ కదం, శ్యామ్ దుక్రే, ది నేష్ గైక్వాడ్, కదం శంకర్, రా ము జాధవ్, శివకాంత్ కదం , సభ్యులు పాన్పట్టే సాయికృష్ణ, సందీప్ కదం అడ్వైసర్ కమిటి సభ్యులు శంకర్ పాటిల్ ఖరే, సూర్యకాంత్ పాటిల్ చౌహాన్, మనోహర్ పాటిల్ దుక్రే, సుద ర్శన్ పాటిల్ కదం,గంగాధర్ పాటిల్ షిందే అరుణ్ పాటిల్ అగ్లవే, కొండిరాం పాటిల్ కదం, కిషన్ పాటిల్ షిందే,జ్ఞానోబా పాటిల్ కదం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన రాయిగూడ సర్పంచ్



**సిరికొండ జనవరి 25, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్యను సిరికొండ మండలం లోని రాయిగూడ గ్రామ పం చాయతీ సర్పంచ్ పెందూర్ ల క్ష్మణరావు మర్యాదపూర్వక క లిశారు. ఆదివారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నా గోబా దేవత ను దర్శించుకున్న సందర్భంగా చైర్మన్ భక్కి వెంకటయ్య ను సర్పంచ్ లక్ష్మ ణరావు కలిసి శాలువాతో ఘ నంగా సన్మానించి సత్కరించా రు. అనంతరం ఏకగ్రీవంగా ఎ న్నికై ఆదర్శంగా నిలిచిన ఓ ఆదివాసి గిరిజన సర్పంచ్ పెం దూరు లక్ష్మణరావును చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు క మిషన్ సభ్యులు కూడా అభి నందిస్తూ శాలువాలతో ఘనం గా సన్మానించి సత్కరించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ స్తుల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా గ్రామపంచాయతీని అ న్ని విధాలుగా అభివృద్ధి పరి చేందుకు కృషి చేయాలని,అం దుకు తమ సహాయ సహకారా లు ఎల్లవేళలా ఉంటాయని చై ర్మన్ హామీ ఇచ్చారు.

# శ్యాంపూర్ బుడుందేవ్ జాతర ప్రారంభోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జనవరి 25 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలోని గిరిజన ఆరాధ్య దైవం ఉట్నూర్ సమీపంలోని శ్యాంపూర్ బుడుందేవ్ జాతర పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మెస్రం వంశీయులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అభివృద్ధికోసం ఆలయానికి చుట్టు ప్రహరీ గోడను ఏర్పాటు చేస్తానని, మహిళలకు ఇబ్బందికలగ కుండా ప్రత్యేక బాత్రూమ్ లు నిర్వహిస్తాం, నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక బోర్వెల్ వేపిస్తాం అన్నారు. అలాగే హైదరాబాద్ కు చెందిన నాగేంద్ర ఆధ్వర్యంలో మేస్త్రం వంశీయుల మహిళలకు చీరలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశస్తులు, గ్రామస్తులు , కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

## ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ జనవరి 25 (ప్రజా జ్యోతి):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపని కాంగ్రెస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పార్టీని జిల్లాలో సమర్థవంతంగా బలోపేతం చేశారన్నారు శాసనసభల ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో చూపుతున్న చిత్తశుద్ధితో ప్రజల్లో ఆదరణ లభిస్తుందని తెలిపారు మున్సిపల్ ఎన్నికల్లోను బీఆర్ఎస్ బిజెపిలను తిరస్కరిస్తూ కాంగ్రెస్ కు పట్టం కట్టనున్నారని బాణావత్ గోవింద్ ధీమా వ్యక్తం చేశారు ఎన్నికల్లో పోటీ చేసే ఆశవాహులు కలిసికట్టుగా ప్రభుత్వ పథకాలు ప్రచారం చేసుకొని గెలవాలన్నారు

# మున్సిపల్ ఎన్నికలకు ఇన్చార్జీలను నియమించిన బీఆర్ఎస్

- మున్సిపాలిటీల వారీగా సమ న్వయకర్తలను నియమించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 25, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నిక ల కోసం భారత రాష్ట్ర సమితి తరపున రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా ప్రత్యేక సమన్వయ కర్త లను (కోఆర్డినేటర్ లు) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని యమించారు. ఇందులో భా గంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ మున్సిపాలిటీకి ఒక సీనియర్ నాయకుడిని ఎన్నికల ఇంచా ర్జిగా బాధ్యతలు అప్పగించా రు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల ను ఏకం చేయడం, స్థానిక పరి స్థితులకు అనుగుణంగా ఎన్ని కల వ్యూహాలను రూపొందించ డం, ఈ సమన్వయకర్తల ప్రధా న బాధ్యతగా ఉంటుంది. ఎన్ని కల ప్రక్రియ ప్రారంభం నుండి ముగిసే వరకు వీరు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అం దుబాటులో ఉంటారు. మున్సి పల్ ఎన్నికల్లో అత్యంత కీలక మైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రి యలో ఈ సమన్వయకర్తలు కీలక పాత్ర పోషిస్తారు. స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలు పు గుర్రాలను గుర్తించి, నివేది కలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానానికి సమర్పిస్తారు. అంతేకాకుండా, పార్టీ రూపొం దించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసు కెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్ల ను సమన్వయం చేయడం వం టి అంశాలను వీరు పర్యవేక్షి స్తారు. ఎన్నికల సరళిని, గ్రౌండ్ రిపోర్టులను ఎప్పటికప్పుడు తెలంగాణ భవన్ లోని పార్టీ కేంద్ర కార్యాలయానికి, వర్కింగ్ ప్రెసిడెంట్ కి నివేదించేలా ప్రత్యే క వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ మేరకు పార్టీ తరపుననియ మించబడిన మున్సిపల్ ఎన్ని కల సమన్వయ కర్తల పూర్తి జాబితాను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం అధికారికం గా విడుదల చేశారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నిక ల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలు పునిచ్చారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో.......**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని సిర్పూర్ కాగజ్ నగర్ ము న్సిపల్ కు డాక్టర్ దాసోలు శ్రా వణ్ ఎమ్మెల్సీ, చెన్నూర్ కు (ఎ స్సీ) తిప్పాని లింగయ్య, క్యా తన్ పల్లికి పల్లె భూమేష్, బె ల్లంపల్లి (ఎస్సీ) కి నాగేష్ ముది రాజ్, మంచిర్యాల కార్పొరేష న్ కు తొంగుల సత్యనారాయ ణ, మేడిపల్లి సంపత్, లక్షెట్టి పేట్ కు శ్రీనివాసరావు, ఆసిఫా బాద్ (ఎస్టి) దాసోలు శ్రావణ్ ఎమ్మెల్సీ, ఖానాపూర్ (ఎస్టీ)రా ష్ట్ర మైనార్టీ నాయకులు మ హ్మద్ అబ్దుల్ ముజీబ్, ఆదిలా బాద్ కు మాజీ జడ్పీ చైర్మన్ జ నార్ధన్ రాథోడ్, నిర్మల్ కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,భైంసా కు జక్క వెంకట్ రెడ్డిలను ని యమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న మాజీ ఎంపీ





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 25, (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా మేడారం సమ్మ క్క సారక్క జాతరలో సమ్మక్క, సారలమ్మ, పడిగిద్దరాజు, గో విం దరాజులను మాజీ ఎంపీ రాజగోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావ్ దర్శించుకున్నారు. సమ్మక్క సా రక్క జాతర సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మనసులో ని కోరికలను ఆయన మొక్కుకొని వనదేవతలను వే డుకున్నారు. ఆసియా ఖండం లోనే ఇది అతి పెద్ద ఆదివాసు ల పెద్ద జాతర అని, ఈ జాతర కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ఏర్పాట్ల న్నీ చేస్తూ జాతర విజ యవం తం కోసం కృషి చేస్తుందని, రా ష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్థా నికంగా ఉంటూ అన్ని ఏర్పాట్ల ను పర్యవేక్షిస్తూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా జిల్లాలో ఉన్న తాధికారులు, పోలీసు యం త్రాంగం తో కృషి చేస్తుందన్నా రు. సమ్మక్క సారలమ్మ జాతర ఇది ప్రకృతి దేవుళ్ళను ఆరా ధించే వనదేవతల అతిపెద్ద జాతర అని ఆదివాసీలు ప్రత్యే కంగా తమ ఆది దైవాలను న మ్మశక్యంతో పూజిస్తూ ఉంటా రని ఆదివాసులతోపాటు ఇత రులు పెద్ద ఎత్తున వచ్చి ఈ జా తరలో దర్శించుకోవడం జరు గుతుందని, వచ్చే భక్తులకు కో రిన కోరికలను నెరవేర్చే దేవత అని అనాదిగా వస్తున్న ఆదివా సి సాంప్రదాయాల ప్రకారం ఆ దివాసీలు సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించ డం జరుగుతుందని, యావత్ భారత ప్రజానీకం సమ్మక్క సా రక్క వనదేవతలను దర్శించు కుని సుఖ సంతోషాలతో ఉం డాలని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషితో సుభిక్షంగా ఉండాలని సందర్భంగా సోయం బాపురావు ఆకాంక్షించారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన - ఆడే గజేందర్

**నేరడిగొండ జనవరి 25 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని బుద్దికొండ గ్రామానికి సుభాష్ ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుని కోరిక మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట నాయకులు ఆత్మ డైరెక్టర్ ఏలేటి భాస్కర్ రెడ్డి,జక్కుల నారాయణ, యండి సద్దాం,ముజుగు లక్ష్మణ్, సింగారి లక్ష్మణ్, ఏలేటి రాం రెడ్డి, మద్దెల దయాకర్,కన్నా, రామ్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# నేరడిగొండ సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి హాజరయిన బోథ్ –ఎమ్మెల్యే



**నేరడిగొండ జనవరి 25 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఈరోజు బాధ్యతలు చేపట్టిన ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా రెనోవేషన్ చెపట్టిన పంచాయతీ భవనానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గులాబ్ కి మరియు వార్డు మెంబర్లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**నేరడిగొండ జనవరి, 25 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో 16 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు ప్రతిజ్ఞ, ఓటు నా జన్మహక్కు,నా ఓటు నా బాధ్యత అనే స్లోగన్ వినిపిస్తూ వీధుల గుండా తిరుగుతూ ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఎండి కలీం, డిప్యూటీ తహసీల్దార్ మడవి విశ్వనాథ్, ఆర్ ఐ నాగోరావు , సర్వేయర్ శంకర్, జిపిఓ లు రాజారాం, పెద్దులు,షకీల్,వినోద్,స్రవంతి, రియజ్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 25, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతా మాసోత్సవాల లో భాగంగా "అరైవ్ అలైవ్" కా ర్యక్రమంలో ఆదిలాబాద్ పట్ట ణంలోని స్థానిక డైట్ కళాశాల మైదానంలో ట్రాఫిక్ అవగాహ నతో కూడిన ముగ్గుల పోటీల ను ఆదివారం ఘనంగా ని ర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్య అ తిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రోడ్డు ప్ర మాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పా టించాలని, ముఖ్యంగా హెల్మె ట్ ధరించడం ద్వారా ప్రాణ న ష్టం నివారించవచ్చని తెలిపా రు. సెల్ఫోన్ మాట్లాడుతూ నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తూ వాహనా లను నడిపిన క్షణంలో ప్రమా దాలు సంభవించే అవకాశాలు ఉన్నందున నిర్లక్ష్యంగా ఉండవ ద్దని సూచించారు. తమకు తె లిసిన ప్రతి ఒక్క ట్రాఫిక్ నియ మాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ అనేది చట్టరీత్యా నేరమని, త ల్లిదండ్రులు తమ పిల్లలను వా హనాలు నడపనివ్వకుండా బా ధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల పూర్తి అయిన తర్వాత కూడా భద్రతా నియ మాలు పాటిస్తే ప్రాణ నష్టాన్ని అరికట్టవచ్చని తెలిపారు. ము గ్గుల ద్వారా తెలిపిన నియ మాలను తల్లిదండ్రులకు, తెలి సినవారికి, పదిమందికి తెలిపి ప్రమాదాలను నివారించాల న్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే ప్రమాదాలను చా లా వరకు తగ్గించవచ్చని, సె ల్ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వంటి చర్యలు ప్రమా దాలకు ప్రధాన కారణమని ప్ర జలు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యు వతు లు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత అంశాలతో విభి న్న రకాల ముగ్గులను వేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి ఎనిమిది మందికి హె ల్మెట్లు, ప్రశంసా పత్రాలను అతి థుల చేతుల మీదుగా అందజే శారు. అలాగే పోటీల్లో పాల్గొ న్న మొత్తం 150 మంది యువ తులకు ప్రశంసా పత్రాలు అం దజేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించా లని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ త ప్పనిసరిగా ధరించాలని, మైన ర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ లాంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పో తారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రె డ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, కె నాగరాజు, క ర్రె స్వామి, ఎస్ఐలు డి రాధిక, అశోక్, వన్ టౌన్ టూ, టౌన్ పోలీసు సిబ్బంది, ప్రజలు నా యకులు యువతులు ఔత్సా హకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రయాణికులకు చేరువలో వైద్యశిబిరం ప్రారంభం



**మంచిర్యాల రూరల్ జనవరి 25 (ప్ర జా జ్యోతి):** సమ్మక్కసారక్క మహాజాతరను పురస్కరించుకొని జిల్లా ప్రాంతం నుండి జాతరకు బయలుదేరే భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా బస్టాండ్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉండే వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జి అధికారి డా.ఎస్.అనిత ప్రారంభించారు. సమ్మక్కసారక్క జాతరకు వెళ్లే భక్తులు ప్రయాణ సమయంలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఈ వైద్య శిబిరాన్ని బస్టాండ్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. జ్వరం, రక్తపోటు, అలసట, చిన్నపాటి గాయాలు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు తక్షణ చికిత్స అందించేలా అవసరమైన మందులు,వైద్య సదుపాయాలు శిబిరంలో అందుబాటులో ఉంచారు. ఈ వైద్య శిబిరం 24 గంటల పాటు నిరంతరంగా సేవలు అందిస్తారని, సమ్మక్కసారక్క జాతరకు వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కోరారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీలతతో పాటు వైద్యులు డా.రమ్య,డా.అమన్,వైద్య సిబ్బంది, ఆశా ఆరోగ్య కార్యకర్తలతో పాటు డిపిఓ ప్రశాంతి,సిహెచ్ఓ వెంకటేశ్వర్లు,డెమో బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత

**93 మంది లబ్ధిదారులకు 23 లక్షల 74 వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 25, (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి సహాయ నిధి పే దలకు తమ వంతుగా చేయూ త ను అందించడం జరుగు తుందని ముధోల్ ఎమ్మెల్యే ప వార్ రామారావ్ పటేల్ అన్నా రు. ఆదివారం భైంసా లోని ఎ స్. ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీ లో నియోజకవర్గానికి చెందిన 93 మంది లబ్ధిదారులకు 23 లక్షల 74 వేల రూపాయల ఆర్థిక స హాయం ను చెక్కుల రూపంలో ఆయన అందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. అనారోగ్యం బారిన పడిన పేద లకు సి. ఎం ఆర్. ఎఫ్. ద్వారా ఆదుకునేందుకు, తన నివాసం లోనే ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. రాజకీయ లకు అతీ తంగా సహాయ నిధి చెక్కులను అందించడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీజే పీ పట్టణ మండలాల అధ్యక్షు లు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, యేశాల దత్తాత్రి, నాయ కులు మల్లెష్ తో పాటు పలు వురు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రెండు సంవత్సరాల్లో రెండు వేలకు పైగా చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే పటే ల్ చేస్తున్న అభివృద్ధి వల్లే స ర్పంచ్ ఎన్నికల్లో 103 సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకొని చరి త్ర తిరగ రాయడం జరిగింద న్నారు. కార్యక్రమం లోమాజీ ఎం. పి పి రజాక్ తో పాటు సీ నియర్ నాయకులు సొలంకి భీంరావు, రావుల పోశెట్టి, గౌ తం పింగ్లే, సర్పంచ్ లు, బీజేపీ పార్టీ బాధ్యులు, మాజీ ప్రజా ప్ర తినిధులు పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీల్లో టికెట్స్ రగడ?

ఇక జిల్లా నాయకత్వం పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. ఒకవైపు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలకు సన్నిహితులైన ఆశావహులు,మరోవైపు స్థానికంగా బలమైన పట్టున్న నాయకులుఅందరికీ టికెట్ ఇవ్వడం అసాధ్యం. ఎవరికీ నచ్చచెప్పాలి? ఎవరి అసంతృప్తిని భరించాలి? అనే డైలామాలో పార్టీ పెద్దలు ఉన్నారన్న సమాచారం. టికెట్ దక్కని నాయకులు తిరుగుబాటు బాట పట్టే అవకాశాలూ లేకపోలేదు. స్వతంత్రులుగా పోటీ చేయడం, లేదా అంతర్గతంగా పార్టీకి నష్టం చేసే చర్యలకు పాల్పడటం వంటి పరిణామాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కార్పొరేషన్ స్థాయిలో స్థానిక ముఖాలు కీలకంగా మారే పరిస్థితుల్లో,టికెట్ పంపిణీ లోపాలు పార్టీలకు భవిష్యత్‌లో భారంగా మారవచ్చు. ప్రస్తుతం మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలు అభివృద్ధి, ప్రజాసమస్యల చర్చ కంటేడ టికెట్ల రాజకీయాలు,అంతర్గత రగడలు కేంద్రబిందువుగా మారుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీలు ఇప్పటికైనా సమన్వయం, క్రమశిక్షణ పాటించకపోతేఈ టికెట్ రగడే ఎన్నికల ఫలితాన్ని తారుమారు చేసే అవకాశం ఉందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.



# పౌరులకు రాజ్యాంగం అందించిన ఆయుధం "ఓటు హక్కు"



**మంచిర్యాల ప్రతినిధి జనవరి25(ప్రజాజ్యోతి):** దేశ పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని,18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొంది ఎన్నికల సమయంలో ఖచ్చితంగా వినియోగించు కోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ప్రోగ్రాం అధికారి ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వీడియో ద్వారా భారత ఎన్నికల సంఘం కమీషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 1950 జనవరి 25వ తేదీన ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం స్థాపించబడిందని, ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉందని అన్నారు. మనదేశంలో వేలు మీద పడే సిరా చుక్క ద్వారా మాత్రమే ప్రభుత్వాలు మారతాయని,18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఒక్క ఓటుతో గెలుపు, ఓటములు స్థానాలు మారుతాయని తెలిపారు.యువ ఓటర్లు తమ స్నేహితులు,బంధువులు, కుటుంబ సభ్యులు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఎన్నికల సమయంలో అర్హత గల వారు స్వచ్ఛందంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని "నా భారతదేశం-నా ఓటు" అనే నినాదంతో అధికారులు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్,యంగ్ ఓటర్స్, దివ్యాంగ ఓటర్లు,ఓటు హక్కు నమోదు చేయడానికి కృషి చేసిన ఉత్తమ బూత్ స్థాయి అధికారులు, స్వీప్ నోడల్ ఆఫీసర్,ఓటు హక్కు వినియోగంపై ప్రచారం చేసిన కళాజాత బృందాన్ని, లక్షెట్టిపేట, హాజీపూర్ తహసిల్దార్లను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు, ధ్రువపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

- కనీస వేతనం 26 వేలు చెల్లించాలి
- కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని , కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కి ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు .కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కొత్తగూడెం వచ్చిన సందర్భంగా సింగరేణి ఇల్లందు బంగ్లోస్ లో జరిగిన యూనియన్ నాయకుల ఇంట్రాక్షన్ సమావేశం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ సహకారంతో కేంద్ర మంత్రి కి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తరపున ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, అప్పటివరకు కనీస వేతనం 26 వెలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి,అన్యాయానికి




గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టబద్ధంగా రావలసిన హక్కులను, సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈఎస్ఐలో ఉన్న సీలింగ్ ను సవరణ చేసి రూ :30 వేలకు మార్చాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న స్కిల్ వర్కర్స్,సూపర్వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్,డ్రైవర్స్ అందరికీ ఈఎస్ఐ వర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, ఎర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు కే దబల్యు కిష్టాఫర్లు పాల్గొన్నారు.

# ఇరవై మంది పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**జన్నారం,జనవరి25(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన ఇరవై మంది పేద కుటుంబాలకు లయన్స్ క్లబ్ 320+ డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు కోదండరాం చేతుల మీదుగా అందజేశారు. మురిమడుగు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఉద్భవించిదే పేద ప్రజలకు అనునిత్యం సేవ చేయడం కోసమే అని, ఇప్పటివరకు జన్నారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు. ఇప్పటివరకు ఉచిత కంటి వైద్య శిబిరాలను, దయాబెటిస్ పరీక్షలను నిర్వహించారని అందులో కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి మందులు కూడా ఉచితంగా అందచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పేదలకు నిత్యావసర సరుకులను అందించడానికి దాతగా వ్యవహరించిన కొమురవెల్లి లచ్చన్న ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట లచ్చన్న, ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రవీణ్ కుమార్, కోశాధికారి ప్రేమ్ సాగర్, డి సి అనుముల రాజన్న, ఆర్ సి అంజితరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ: వార్డు 3 కౌన్సిలర్ వైరిగాడె సాయి పోటీ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 25 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డు నెం. 3 నుంచి వైరిగాడె సాయి కౌన్సిలర్ పదవికి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక ప్రజలతో తన పరిచయం గురించి మాట్లాడుతూ వైరిగాడె సాయి తెలిపారు, నేను ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగాను. మీ కష్టాలు, సుఖాలు నాకు బాగా తెలుసు. ఈ వార్డుకు అభివృద్ధి తీసుకురావడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఎల్లప్పుడూ



మీకోసం పని చేస్తాను" అని చెప్పారు. ప్రజల సేవని తన లక్ష్యంగా పెట్టుకున్న వైరిగాడె సాయి, మీ నమ్మకమే నా బలం. అందువల్ల నా మీద నమ్మకం ఉంచి, మీ అమూల్య ఓటు మరియు ఆశీర్వాదాన్ని అందించాలని వినమ్రంగా కోరుకుంటున్నాను అని అభ్యర్థన చేశారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కాషాయ జెండా ఎగరేస్తాము

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాబోయే మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల దృశ్య ఈరోజు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్లో బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా అమీరిశెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ, గత టిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి నోచుకోలేదని పారిశుద్ధ్యం మరియు గల్లీలలో రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధులే లేదని అన్నారు. గత పది ఏళ్లుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ గానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కానీ మంచిర్యాల ప్రజలనీ నయవంచనకు గురిచేసి ఎన్నికల్లో ఓట్లు దండుకున్నారే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ఏ డివిజన్ కి వెళ్లిన ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని గత పాలకులను చూసిన ప్రజలు బిజెపికి ఈసారి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వెరబెల్లి రఘునాథ్ గారి సారధ్యంలో మంచిర్యాల పట్టణాన్ని స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేసేందుకు వారు కృషి చేస్తామన్నారు . రఘునాథ్ మంచిర్యాల పట్టణంలో ప్రత్యేకమైనటువంటి చొరవ తీసుకొని కేంద్రం నుంచి నిధులు కార్పొరేషన్ కు అందించే విధంగా కృషి చేస్తారని, ప్రభుత్వ పథకాలు మరింత చేరువ అయ్యేందుకు వెరబెల్లి రఘునాథ్ సూచించిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. మంచిర్యాల కార్పొరేషన్ లో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కాషాయం జెండా ఎగురవేస్తామని ప్రజలంతా తమ వెంటే ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నా పెద్దపల్లి పురుషోత్తం,గర్మిల్లా జోన్ ప్రధాన కార్యదర్శి మెరడికొండ శ్రీనివాస్,తుల మధుసూదన్,కంకణాల సతీష్,కొత్తకొండ పోచం,గడికొప్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ల 42 శాతం రిజర్వేషన్‌లకు వ్యతిరేకం అయిన కాంగ్రెస్ బీజేపీ లను ఓడించండి

- బీఎస్పీ అభ్యర్థులను గెలిపించండి
- బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం



**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ లకు వ్యతిరేకం అయిన కాంగ్రెస్ బీజేపీ లను ఓడించాలని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపు నిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ జోన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంకు అయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జోన్ స్థాయి నాయకుల తో కలిసి మాట్లాడారు. తెలంగాణ లో ఎన్నికల ముందు కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ సభ లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కూడా నేటికీ బీసీ కుల గణన చేయలేదని, ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అమలు చేయలేదని, కేంద్రం లో. అధికారం లో ఉన్న బీజేపీ బీసీ ల 42 శాతం రిజర్వేషన్ లకు వ్యతిరేకం అని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పాలన లో ఎన్నికల హామీలు ఇంకా పూర్తి గా అమలు చేసే దిక్కు లేదన్నారు.తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళితుల పై దాడులు జరుగుతున్నాయని, దళిత యువకులు లాకప్ డెత్ లు జరుగుతున్నాయని, దళిత మహిళా లు మానభంగాలకు గురవుతున్నారని అన్నారు. కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ రాజ్యాంగంను రద్దు చేసి బహుజనులను బానిసలుగా చేయడానికి కుట్ర చేస్తుంద న్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలో బీజేపీ కాంగ్రెస్ తెరాస లను ఓడించి బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. బీసీ లకి ఇప్పుడున్న 27 శాతం రిజర్వేషన్ లు అమలు కావడానికి బీఎస్పీ పోరాటమే కారణం అన్నారు. వీపీ సింగ్ ప్రధాని గా ఉన్నపుడు బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర కాన్షిరాం మండల్ కమిషన్ అమలు కోసం అలుపెరుగని పోరాటం చేసి రోజు కు 5000 మంది బీఎస్పీ కార్యకర్తలను జైలుకు పంపడానికి కూడా వెనుకాడలేదన్నారు. బీసీ లకు జనాభా ప్రకారం రాజ్యాధికారం బీసీ లకు సామాజిక న్యాయం బీఎస్పీ తోనే సాధ్యం అని అన్నారు. ఈ సమావేశం లో జోన్ ఇంచార్జ్ లు అడ్వకేట్ నీరడి ఈశ్వర్, గైని గంగాధర్ కాదసి రవీందర్ జిల్లా ఇంచార్జ్ లు దాగం శ్రీనివాస్ నాగుల కిరణ్ బాబు జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లంపెల్లి సంపత్ కుమార్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు దుర్గం తుకారాం నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సింగాడే పాండు నిర్మల్ జిల్లా ఇంచార్జ్ లక్ష్మి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ గారు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్స్ తదితర సమస్యలను పరిష్కరించడానికి నిధులను కేటాయించాలి



**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లోని లక్ష్మి నగర్, వికాస్ నగర్, ఒడ్డేర కాలనీలలో ప్రజలు ఎదురు కొంటున్న మౌలిక సమస్యలైన డ్రైనేజీలు, సీసీ రోడ్స్ తదితర సమస్యలను పరిష్కరించడానికి వెంటనే నిధులు కేటాయించాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల నుంఛి బి ఆర్ ఎస్ పరిపాలనలో లక్ష్మి నగర్, వికాస్ నగర్, ఒడ్డేర కాలనీ లలో ప్రజలు ఎదురుకొనే మౌలిక సమస్యలు పరిష్కారించడం లో స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఈ డివిజన్ అభివృద్ధి పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా డివిజన్ లోని ఆయా లైన్ లలో డ్రైనేజీ లు (మురికి కాల్వలు) లేక మురుగు నీరు ఏరులై పారుతున్నాయని తెలిపారు. అందువలన డివిజన్ ప్రజలను దోమలు, ఈగలు కుట్టి థైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో ఇబ్బందులు పడి ఆస్పత్రుల పాలు అవుతున్నారని, అదేవిధంగా డివిజన్ లోని ఆయా లైన్ లలో సీసీ రోడ్లు వేయకపోవడం మూలాన రాళ్లు రప్పలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా లక్ష్మి నగర్ రోడ్ నంబర్ 5లో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఆర్భాటంగా కొబ్బరి కాయలు కొట్టి చేతులు దులుపుకున్నాది వాస్తవం కాదా అన్నారు. కాబట్టి రోడ్ నంబర్ 5 లో 60 ఫీట్ ల రోడ్డు లో డబల్ సీసీ రోడ్డు వేసి డివైడర్ లను నిర్మించి సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, అదే విధంగా 51 వ డివిజన్ లో పాతది 28 వ వార్డు లో మిషన్ భగీరథ పథకం లో ఇంటింటికీ శుద్ధి చేసిన నీరు అందిస్తామని గొప్పలు చెప్పి ప్రజల ఓట్లు దండుకొని గత 10 సంవత్సరాల నుండి అధికారం వెలగబెట్టిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ శుద్ధి నీరు ఎందుకు అందించలేదో డివిజన్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు . ఇంటింటికీ నల్లాలు లేక వేలాది రూపాయులు వెచ్చించి మినరల్ వాటర్ కొనుకొని ప్రజలు తాగుతున్నారని,కావున వెంటనే 51 వ డివిజన్ లో మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ శుద్ధి చేసిన మంచి నీటి నల్లాలు ఇప్పించాలని, అదే విధంగా ఇతర వార్డులలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కై వ్యాయామాలు చేసుకోవడానికి ఓపెన్ జిమ్ లు ప్రారంభించిన మున్సిపల్ అధికారులు 51 వ డివిజన్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కు స్థానిక ప్రజా ప్రతినిధులు ఎందుకు కృషి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. కావున 51 వ డివిజన్ లో ఓపెన్ జిమ్ వెంటనే ఏర్పాటు చేయాలని, ఇతర కాలనీ లలో ప్రజల, చిన్న పిల్లల ఆహ్లాదం కోసం చిల్డ్రన్స్ పార్కు లు ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు 51 వ డివిజన్ లో చిల్డ్రన్స్ పార్కు ను ఎందుకు ఏర్పాటు చేయలేదో ప్రజలకు చెప్పాలని, 51 వ డివిజన్ కు అనుకోని ఉన్న అమర వీరుల స్థూపం వెనకాల గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు లక్షలాది రూపాయలు వెచ్చించి తెలంగాణ అమర వీరుల స్మృతి స్థలాన్ని ప్రారంభించి తరువాత దాని ఆలన పాలన పట్టించుకోక పోవడం మూలాన ఆ యొక్క స్మృతి వనం నామరూపాలు కనిపియకుండా పోయి డంపింగ్ యార్డు గా మరీనా విషయం వాస్తవం కాదా అన్నారు .అందుకే తిరిగి ఆ స్థలం అక్రమార్కుల పాలు కాకముందే అమరా వీరుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు .



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంను ఆదివారం జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆదివారం ప్రారంభించారు .తెలంగాణ రాజ్యాధికార పార్టీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కార్యాలయం ప్రారంభించిన తర్వాత జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, యువజన విభాగం అధ్యక్షుడు పాకాల దినకర్ కార్పొరేషన్లోని వివిధ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ల అభివృద్ధే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. 20వ డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు తెలిపి, అనంతరం డివిజన్ కార్యాలయం రిబ్బన్ కట్ చేసి , స్వీట్లు పంచారు. మహేష్ వర్మ మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రానున్న బల్దియా ఎన్నికల్లో కత్తెర గుర్తుతో పోటీలో ఉండబోతుందని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. అధికారం,ఆత్మగౌరవం, వాటా అనే నినాదంతో,సిద్ధాంతంతో ముందుకు సాగుతుందని తెలిపారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంతో కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి బహుజనుల ఐక్యతను చాటాలని మహేష్ వర్మ పిలుపునిచ్చారు.

## కలెక్టర్ చేతుల మీదుగా మెమోంటో అందుకున్న కిష్టాపూర్ పాఠశాల విద్యార్థినులు

**జన్నారం,జనవరి25(ప్రజాజ్యోతి):** ఈ నెల 24వ తేదీ శనివారం రోజున జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయి కళోత్సవం కార్యక్రమం లో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ 10వ తరగతి విద్యార్థి నిలు ఎస్. అరవింద రాణి, కె. వర్షిత మరియు గైడ్ టీచర్స్ దాముక కమలాకర్, బానోత్ ప్రకాష్ లను మంచిర్యాల్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా వెల్ఫేర్ అధికారి రాఫ్ ,జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, విద్యార్థులను మెమొంటోలతో అభినందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ మంగ, ఉపాధ్యాయులు జాడి మురళి, ఎ. గోవర్ధన్ చారి, కె. రాజన్న,=. బుచ్చిలింగం,నగేష్, మణెమ్మ,జ్యోతిశీల, అశోక్, నరహరి శర్మ, కాంతయ్య, శ్రీనివాస్,వాసు, రజిత రాణి, సుస్మిత, అజీమ్, స్వప్న తదితరులు అభినందించారు.



# బిసి అండ్ ఓ బి సి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి వినతి పత్రం



**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ని ఆదివారం అధికారిక కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. బిసి అండ్ ఓ బి సి కార్మికుల సమస్యలను మంత్రికి వివరించారు. ముఖ్యంగా బీసీ లైసన్ సెల్ ఆఫీస్ హెడ్ఆఫీస్ లో ఏర్పాటు చేయాలని ఖాళీగా ఉన్న ఏరియాలలో బిసి లైసెన్ ఆఫీసర్లను వెంటనే నియమించాలని, ప్రతి ఏరియాలో బిసి, ఓబిసి ఎంప్లాయిస్ కు సింగరేణి క్వార్టర్ ఆఫీసు కొరకు రోజువారి కార్యక్రమానికి వాడుకోవడానికి కేటాయించాలని కోరారు. అలాగే జ్యోతిరావు పూలే జన్మదినం కోసం ఒక లక్షను ప్రతి ఏరియాకుక కేటాయించి ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదినం జరపాలని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న 12 సింగరేణి ఏరియాలలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని జిఎం ఆఫీస్ లలో స్థాపించాలని కోరారు. ముఖ్యమైన అధికార స్థానములలో బీసీ అభ్యర్థులను దామాషా పద్ధతిలో నియమించాలని అలాగే అన్ని సింగరేణి యాజమాన్యం జరుపుతున్న చర్చలలో కార్మికులకు సంబంధించిన విషయాలలో బిసి, అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కూడా పాలుపంచుకునేటట్లు, వారి సజెషన్స్ చెప్పుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ అన్నది వారి జీతభత్యంలో ఒక భాగము కాబట్టి కోల్ ఇండియాలో అధికారులకు చెల్లించిన విధంగా సింగరేణిలో కూడా ఆర్థిక సంవత్సరం 2022బి23, 2023 బి24 మరియు 2024బి25 సంవత్సరంలకు పెండింగ్ లో ఉన్న పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ ను వెంటనే అధికారులకు చెల్లించాలని మంత్రికి వినతి పత్రం ద్వారా కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లపూరి రమేష్ జనరల్ సెక్రెటరీ, శ్రీవెన్నం వెంకటేశ్వర్లు వెంకటరమణ, ప్రకాష్, నరేంద్ర బాబు, హరీష్ శ్రవణ్ గౌడ్, మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి)లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ

ప్రపంచ దేశంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయా ల్సిన బాధ్యత మన అందరిదీ తహసిల్దార్ రహీముద్దీన్



**జనవరి 25, సిర్పూర్(టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తాహసిల్దార్ రహీం ఉద్దీన్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు.ఆశ్రమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు ఉమ,అర్చన కల్పన, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అధికారులతో కలిసి జాతీయ ఓటర్ల ర్యాలీ నిర్వహిం చారు.ఈ ర్యాలీ ,తాహసిల్దార్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ బస్టాండ్ చౌరస్తా మీదుగా ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఓటు హక్కు పాల్గర్శకతతో జవాబుదారితనంతో నిస్వార్థంగా వినియోగించు కొనుటకు ప్రతిజ్ఞ చేశారు. జాతీయ 16 ఓటర్ల దినోత్సవ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం ఓటర్లను చైతన్య పరచడం, నూతన ఓటు హక్కు పొందడం ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం సీనియర్ సిటిజనులైన సోగల గౌరు బాయి, సంబర్కార్ తారాబాయి, ఎర్ర కాంత, తాజా మ్ముల్ హుస్సేన్ లను డిప్యూటీ తాసిల్దార్ బక్కయ్య తో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించిన తహసిల్దార్ రహీం ఉద్దీన్, అనంతరం తహసిల్దార్ రహీముద్దీన్ మాట్లాడుతూ..ఓటు వేయడానికి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరినీ తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రోత్సహించి ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంపొందించడమే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన లక్ష్యమన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కు ను విధిగా వినియోగించుకోవాలి అని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారత దేశంలో ఓటు హక్కు ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడం ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యా లయ సిబ్బంది ఆర్ఐ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఇమ్రాన్, కమలాకర్ జిపిఓస్ వివిధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

**జన్నారం,జనవరి25(ప్రజాజ్యోతి) :** దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటు హక్కుకు ఉందని,ప్రజాస్వామ్యానికి పునాది ఓటేనని జన్నారం ఇన్చార్జి ఎమ్మార్వో రామ్మోహన్ అన్నారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా జన్నారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో ఓటు హక్కు వినియోగం అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 25న జరుపుకునే ఈ దినోత్సవం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉంటుందని, ముఖ్యంగా యువకులు మహిళలకు ఈ ఓటు హక్కుకు ఎంత ప్రాముఖ్యత ఉందో తెలియపరచడానికే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల లోని విద్యార్థులతో ఓటు హక్కు ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.

## మేడారం జాతర సందర్భంగా మంచిర్యాల జిల్లా ఆర్టిసి బస్టాండ్ లో 24 గంటల పాటు అందుబాటులో వైద్య శిబిరము ఏర్పాటు



**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** సమ్మక్క సారక్క మేడారం జాతర సందర్భంగా మంచిర్యాల జిల్లా ఆర్టిసి బస్టాండ్ లో 24 గంటల పాటు అందుబాటులో వైద్య శిబిరమును(హెల్త్ ) ఆదివారం నుంచి ఏర్పాటు చేశారు .మేడారం జాతర సందర్భంగా మంచిర్యాల జిల్లా నుంచి బయలుదేరు బస్టాండ్ లో 24 గంటల పాటు అందుబాటులో ఉండే వైద్య శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ప్రారంభించారు . ఈ ప్రారంభ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీమతి శ్రీలత , వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ అమన్, వైద్య సిబ్బంది, ఆశ ,ఆరోగ్య కార్యకర్తలు డిపిఓ ప్రశాంతి, సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరము ప్రజల ఆరోగ్య అవసరాల కోసం సమ్మక్క సారక్కపోయి భక్తులకు అందుబాటులో ఉంచడం కోసం బస్టాండ్ లో జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగినది ఉపయోగించుకోగలరని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత కోరారు .

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ!



**జన్నారం,జనవరి25(ప్రజాజ్యోతి):** మండలంలోని ప్రాథమిక పాఠశాల, పొనకల్ 2026 క్యాలెండర్ ను లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సింహారాజు, మండల విద్యాధికారి ఎన్.విజయ్ కుమార్ ఆవిష్కరించారు. వినూత్నంగా పాఠశాల కార్యక్రమాలతో పాటు, విద్యార్థుల వ్యక్తిగత ముఖ చిత్రాలతో కూడిన క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు అన్నారు. గత సంవత్సరం లాగే ఈ సారి కూడా పాఠశాల క్యాలెండరు ముద్రణకు సహకరించిన లయన్స్ క్లబ్ కు పాఠశాల హెచ్ ఎం కె. రాజేశం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తోట లచ్చన్న, కార్యదర్శి ఎర్ర ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ కామెర ప్రేమ్ సాగర్, కస్తూరి సతీష్ కుమార్, అంజిత్ రావు, అనుముల రాజన్న, బాపన్న, కస్తూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులను ఆటల పోటీలు నిర్వహించిన ఎస్సార్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ సంతోష్





**జనవరి 25, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఎస్సార్ ప్రైవేట్ స్కూల్ కరస్పాం డెంట్ సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు ఒకరోజు ముందు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థు లతో ఎస్సార్ పాఠశాల ప్రాంగణం నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈరోజు ఉదయం నుండి ఎస్సార్ స్కూల్లో ఎల్కేజీ యూకేజీ, ఫస్ట్ క్లాస్ నుం డి సెవెంత్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.స్కూల్ కరస్పాండెంట్ సంతోష్ మాట్లా డుతూ 26 జనవరి గణతంత్ర దినోత్సవానికి ముందు విద్యార్థు లకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించామని అన్నారు.ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థు లకు 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రధానం చేయడం జరుగు తుందని అన్నారు. 26 జనవరి న జరగబోయే గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, వ్యాస రచన,ఉపన్యాసం, డాన్సులు, పాటలు, హెయిర్ స్టైల్, మెహేంది, రంగోలి లాంటి కో-కర్యులర్ యాక్టివిటిస్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ ఎస్సార్ స్కూల్ కరస్పాండెంట్ సంతోష్, ఉపాధ్యా బృందం నిర్వహించారు. ఈ కార్య క్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను చూపరులందరిని అందరిని ఆకట్టుకున్నాయి.

# కొత్త బొగ్గు బ్లాకుల అనుమతులు, కేటాయింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి

- బి జనక్ ప్రసాద్ ,సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ
- కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సింగరేణి యూనియన్ ప్రతినిధుల సమావేశం




**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** కొత్త బొగ్గు బ్లాకుల అనుమతులు, కేటాయింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ కోరారు. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి సమీక్ష సమావేశంలో సింగరేణి కార్మిక సమస్యలపై ప్రసంగించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ మాట్లడారు. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి యూనియన్ ప్రతినిధులతో నిర్వహించిన పరస్పర సమీక్ష సమావేశం శనివారం రాత్రి కొత్తగూడెం ఎల్లందు క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికుల సమస్యలు, భవిష్యత్ సవాళ్లపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొని, సింగరేణి సంస్థ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉందని, రాజకీయ జోక్యాల కారణంగా సంస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను పటిష్టం చేయాలంటే కార్మికుల హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా కోల్ ఇండియా ఉద్యోగుల మాదిరిగా సింగరేణి కార్మికులపై పెర్క్స్ పై ఆదాయపు పన్నును రద్దు చేయాలని, పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ (ఎచ్‌పిసి ) వేతనాలను తక్షణమే అమలు చేయాలని, అలాగే, కోల్ ఇండియాకు సంబంధించిన జే.బి సిసిఐ సమావేశాల్లో ఐఎన్టీయూసీ (ఐఎన్ఎంఎఫ్ ) అన్ని సమావేశాల్లో పాల్గొనవచ్చని న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ, కొన్ని సబ్ కమిటీలలో సాంకేతిక కారణాలను చూపుతూ ఐఎన్టీయూసీ (ఐ ఎన్ ఎం ఎఫ్ )ను పక్కన పెట్టడం అన్యాయమన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వానికి వినతి చేసిన విషయాన్ని మంత్రి దృష్టికి మళ్లీ తీసుకువచ్చారు. సింగరేణి పరిపాలన వ్యవహారాలు సక్రమంగా నడవాలంటే పూర్తి స్థాయి సీఎండీని నియమించి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కూడా జనక్ ప్రసాద్ సూచించారు. అంతరం, సింగరేణి కార్మికుల సమస్యలకు సంబంధించి వినతి పత్రాన్ని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రికి అందజేశారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ ఎండీ కృష్ణ భాస్కర్, స్థానిక ఎంపీ శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి, సంస్థ డైరెక్టర్ గౌతమ్ పోట్రు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐఎన్టీ యూసీ తరఫున సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి సమ్మయ్య, త్యాగరాజన్, శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, ఆల్బర్ట్, రజాక్, పీతాంబరం, కోటేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఐటీయూసీ, బిఎంఎస్, సిఐటియు తదితర కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సింగరేణి భవిష్యత్తుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.





# శ్రీరాంపూర్ సిఎచ్ పి ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ సిహెచ్ పి జనరల్ బాడీ సమావేశం ఆదివారం నరసయ్య భవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిహెచ్పి నూతన ఫిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఫిట్ ఉపాధ్యక్షులుగాతిరుపతి, ఫిట్ కార్యదర్శిగా జిల్లాల రవి, ఫిట్ సహాయ కార్యదర్శిగా రాంపల్లి సాయిరాజు, సంయుక్త కార్యదర్శిగా అశోక రెడ్డి, వెల్తూరి శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గజ్జి రమేష్,ట్రేడ్స్ మెన్స్ ఇన్చార్జిగా షిఫ్ట్ కార్యదర్శిగా జంగ నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దొంగల శ్రీనివాస్, రిలే షిఫ్ట్ కార్యదర్శిగా కల్లేపల్లి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుండవైన రాజకుమార్, సిరిలే షిఫ్ట్ కార్యదర్శిగా జోగుల ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అంకం శ్రీనివాస్, డీరిలే షిఫ్ట్ కార్యదర్శిగా కలమడుగు లచ్చయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మండల ఓదెల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్, జనవరి 25 ప్రజా జ్యోతి:** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు, అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని.ఆదివారం ఆస్పిరేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, డి.ఆర్.డీ.ఓ దత్తారావు లింగాపూర్, తిర్యాని మండలాల్లో అధికారులు పాల్గొని తెలంగాణ సామాజిక జీవనోపాధుల అమలు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు, ప్రతి లబ్ధిదారికి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, జాబ్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ వంటి సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. బలహీన వర్గాల జీవనోపాధి మెరుగుపడే విధంగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలు సాకారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సంబంధిత శాఖల అన్ని అధికారులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్యం ఎవరి కోసం? సాధారణ భారతీయుడి ప్రశ్న



**మంచిర్యాలరూరల్ జనవరి25(ప్రజాజ్యోతి):** ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం వస్తే దేశమంతా పండుగ వాతావరణం కనిపిస్తుంది. జాతీయ జెండా ఎగురుతుంది, దేశభక్తి నినాదాలు మార్మోగుతాయి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వేదికల మీద గుర్తుకు వస్తాయి.కానీ ఈ హంగుల మధ్య ఒక సాధారణ భారతీయుడి మనసులో మెదిలే ప్రశ్న మాత్రం ఒక్కటే ఈ స్వాతంత్ర్యం నిజంగా ఎవరి కోసం? స్వాతంత్ర్యం అంటే అధికార మార్పేనా, 1947లో బ్రిటిష్ పాలన ముగిసింది. విదేశీ పాలకుల స్థానంలో మన వాళ్లే అధికారంలోకి వచ్చారు. కానీ సామాన్యుడి జీవితంలో ఎంత మార్పు వచ్చింది ఆకలి, పేదరికం, నిరుద్యోగం, అన్యాయం ఇవన్నీ ఇంకా అలాగే ఉంటే, అది పూర్తిస్థాయి స్వాతంత్ర్యమా, స్వాతంత్ర్యం అంటే కేవలం పరిపాలకులు మారడమే కాదు. ప్రజల జీవితం మారాలి. భయం లేకుండా మాట్లాడ గలగాలి. హక్కులు అడిగితే దేశద్రోహం అనే ముద్ర పడకూడదు. సాధారణ భారతీయుడి జీవితం నేటి భారతదేశంలో రైతు అప్పుల ఊబిలో చిక్కుకుని జీవితం కోల్పోతున్నాడు. యువకుడు చదువు పూర్తయ్యాక ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి తిరుగుతున్నాడు. పేదవాడు న్యాయం కోసం కోర్టు గడప దాటలేకపోతున్నాడు. మధ్యతరగతి బతుకు మొత్తం పన్నులు, ధరల భారంతో నలిగిపోతోంది. ఇవన్నీ చూసినప్పుడు ఒక ప్రశ్న సహజంగా వస్తుంది.ఈ దేశ అభివృద్ధి ఎవరికోసం జరుగుతోంది!రాజ్యాంగం ఇచ్చిన హక్కులు వాస్తవంలో ఎంతవరకు నిజం.మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఇచ్చింది. కానీ వాస్తవంలో చట్టం ధనవంతుడికి ఒకలా, పేదవాడికి మరోలా అధికారుల ముందు సామాన్యుడి మాటకు విలువ లేదు. ప్రశ్నించే గొంతులు మౌనంగా మారుస్తున్నారు ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన పరిస్థితి. ఎందుకంటే ప్రజలు ప్రశ్నించడమ ఆపేస్తే.స్వాతంత్ర్యం కేవలం కాగితాల మీదే మిగులుతుంది.స్వాతంత్ర్య సమరయోధుల కల అంబేద్కర్ ఆశించినది సామాజిక న్యాయం. భగత్ సింగ్ కోరుకున్నది భయంలేని స్వేచ్ఛ. నేడు మనం ఉన్న స్థితి చూస్తే,ఆ కలలు ఇంకా పూర్తి కాలేదనే నిజాన్ని అంగీకరించాల్సిందే. స్వాతంత్ర్య దినోత్సవం ఒక ఆత్మపరిశీలన ఈ రోజు కేవలం సెలవు కాదు.కేవలం జెండా ఎగరేసి ముగించాల్సిన రోజు కాదు. మనమే మనల్ని ప్రశ్నించుకోవాల్సిన రోజు. మన ఓటు బాధ్యతగా పడుతోందా అసలు మన హక్కుల కోసం మనం నిలబడుతున్నామా! లేదా మౌనంగా అన్నీ భరించేస్తున్నామా, స్వాతంత్ర్యం ఎవరో ఇచ్చిన బహుమతి కాదు. ప్రతి రోజూ కాపాడుకోవాల్సిన బాధ్యత. సాధారణ భారతీయుడు గౌరవంగా, భయంలేకుండా, న్యాయంతో జీవించగలిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం.అంతవరకు "స్వాతంత్ర్యం ఎవరి కోసం?" అన్న ప్రశ్న మనందరినీ వెంటాడుతూనే ఉంటుంది.

# బీసీలకు బడ్జెట్ లోను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**జన్నారం,జనవరి 25 (ప్రజాజ్యోతి):** బీసీ లకు కేంద్ర బడ్జెట్ లోను మోసం చేస్తున్నారని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య అన్నారు.ఇంకా అయన మాట్లాడుతూ గత ఏడాది జూన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్ బిల్లులో దేశంలోని 85 కోట్ల బీసీ కులాల వారికి కేవలం 2000 కోట్లు మాత్రమే కేటాయించారని, అదే తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం లోని 2 కోట్ల బీసీల కొరకు 9000 కోట్లు పైగా కేటాయించారని, రెండు సంవత్సరాల క్రితం 2024 బడ్జెట్ బిల్లులోను అప్పుడు కేవలం 3000 కోట్లు మాత్రమే బిజెపి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. కానీ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 6000 కోట్లకు పైగా కేటాయించింది. బడ్జెట్ కేటాయింపుల్లో కూడా అత్యధిక జనాభా 60 శాతం ఉన్న బీసీ కులాల వారికి దేశంలోని 85 కోట్ల జనాభాకు కేవలం 2000 లేదా మూడు వేల కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం దేశంలోని 85 కోట్ల బీసీ కులాల వారికి కేటాయిస్తున్నారంటే ఇది కేవలం బీసీ కులాల వారికి చాక్లెట్లు పంచినట్టుగా ఉందని అన్నారు.కనీసం ఇప్పటికైనా ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే బడ్జెట్లో నైనా దేశంలోనే బీ సి కులాల వారికి లక్ష కోట్ల నిధులు కేటాయించి బీసీ కులాల వారి సంక్షేమానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వమిత్ గౌతమ్ పై అక్రమ కేసులు రద్దు చేయాలి.

కొండు బానేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** సమాజంలోని అక్రమాలపై ప్రశ్నిస్తున్న 14 ఏళ్ల దళిత బాలుడు అశ్వమిత్ గౌతమ్ పై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్ ఆదివారం డిమాండ్ చేశారు .దేశంలో జరుగుతున్న అన్యాయాలు. పాలకుల అవినీతి. ప్రజా సమస్యలపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్న మైనర్ బాలుడు అశ్వమిత్ గౌతమ్ ను చూసి యుపి ప్రభుత్వం బెంబేలెత్తు తొందని. మైనర్ అని కూడా చూడకుండా లక్నోలు లక్నో లో ఎఫ్. ఐ. ఆర్ నమోదు చేసి. సెక్షన్ 151. కింద అరెస్టు చేయడం అత్యంత దారుణమన్నారు . ఆటపాటలతో గడపాల్సిన వయసులో సమాజం పట్ల బాధ్యతతో. కార్పొరేట్లకు దోచి పెడు తున్న ప్రజా సంపద. పేదల భూముల అక్రమణ లు. నిరుద్యోగం. మహిళలపై అఘా యిత్యా ల వంటి అంశాలపై అశ్వమిత్ గౌతమ్ ఎంతో పరిణతి తో ప్రశ్నిస్తున్నాడని ఈ దేశం అందరిదే. మేల్కొనండి"అనే పిలుపునివ్వడం. వాక్ స్వాతంత్రాన్ని కాపాడుకోవాలని కోరడం అక్షర సత్యమని ప్రశ్నించే గొంతు కలను నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు . అశ్వమిత్ గౌతమ్ పై పెట్టిన కేసులను ప్రజాస్వామ్య విరుద్ధమని. అశ్వమిత్ గౌతమ్ పై పెట్టిన కేసులను ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు.

# గ్రామస్తుల రాకపోకల ఇబ్బంది తీర్చిన సర్పంచ్ సంధ్య మహేష్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 25 ప్రజా జ్యోతి:** రెబ్బెన మండలం తుంగెడ, పోతేపల్లి, మాధవాయిగూడ గ్రామాల ప్రజలు పెద్దవాగుపైన గల జగన్నాథ్ పూర్ టు ప్రాజెక్ట్ కాల్వపై ఉన్న వంతెన ద్వారా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఈ సమస్యను మాధవాయి గూడ సర్పంచ్ దుర్గం సంధ్య మహేష్ కి తెలియజేశారు. వెంటనే స్పందించిన సర్పంచ్ దుర్గం సంధ్య మహేష్ మరియు ఉప సర్పంచ్ ప్రవీణ్, స్థానిక సమస్యను పరిగణనలోకి తీసుకుని వంతెనకు తక్షణమే మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ వంతెన మరమ్మత్తుల తర్వాత గ్రామస్థుల రాకపోకలు సౌకర్యవంతంగా మారినట్లు వారు తెలిపారు. స్థానికులు సర్పంచ్ దుర్గం సంధ్య మహేష్ మరియు ఉప సర్పంచ్ ప్రవీణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 25, ప్రజా జ్యోతి:** ఈ నెల 26వ తేదీన జిల్లా కేంద్రంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో చేపట్టిన గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర వేడుకల నిర్మాణ కొరకు ఆయా శాఖలకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, జిల్లాలో అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో సంబంధిత శాఖల అధికారులు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు మైదానం సిద్ధం చేయాలని తెలిపారు. వేడుకలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణిలో ఉత్తమ అధికారులు

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రతి ఏడాది ఆనవాయితీ లాగానే సింగరేణిలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారులను అదే విధంగా ఉత్తమ ఉద్యోగులను గుర్తించి సన్మానం చేయడం సింగరేణి సంస్థలో ఆనవాయితీ. ఈ దఫా జరిగే 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎంపికైన అధికారుల వివరాలను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. వీరిని కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో జరిగే గణతంత్ర వేడుకల్లో సన్మానిస్తారు. వివరాల ప్రకారం సింగరేణిలోని ప్రాంతాలవారీగా .. కొత్తగూడెం ఏరియా నుంచి ఎం సాల్మన్ రాజ్, జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా, ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, ప్రాజెక్టు ఆఫీసర్ జె.వి.ఆర్ ఓసి ఓటు సత్తుపల్లి ఏరియా, ఆనందపు గంగాధరపు ఆ శివప్రసాద్ అడిషనల్ మేనేజర్ జెకె ఓపెన్ కాస్ట్, ఎల్లందు ఏరియా, జె వీరభద్రుడు డిప్యూటీ జనరల్ మేనేజర్ మణుగూరు ఏరియా, డి శ్రావణ్ కుమార్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జనరల్ మేనేజర్ ఆఫీస్ రామగుండం 1 ఏరియా, మనోజ్ కుమార్ అడిషనల్ మేనేజర్ ఓసీపీ 3 రామగుండం టు ఏరియా, ఆత్మూరి ఉదయ భాస్కర్ డివైజియం జీడికే ఓసి1 రామగుండం 3 ఏరియా పెంద్యాల



వేణు డిప్యూటీ మేనేజర్, ఏ ఎల్ పి, ఏపీ ఏరియా రత్నం శ్రీనాథ్, అడిషనల్ మేనేజర్ కేటీకే 18 లైన్ భూపాలపల్లి ఏరియా, ఎం కోటయ్య ఎస్ ఇ ఈ ఎన్ ఎం గోలేటి సిహెచ్ పి బెల్లంపల్లి ఏరియా, ఎం వెంకటేష్ డిప్యూటీ మేనేజర్ కాసిపేట వన్ ఇంక్లైన్ మందమరి ఏరియా, ఐ శ్రీనివాస్ కాలరీ మేనేజర్ ఎస్ ఆర్ పి ఓపెన్ కాస్ట్ శ్రీరాంపూర్ ఏరియా, ఎం మదన్మోహన్ జి ఎం ఎం పి సి ఎస్ ఎస్ టి పి, డాక్టర్ టి ఆనంద సుధాకర్ మెడికల్ సూపరింటెంట్ మెయిన్ హాస్పిటల్ కార్పొరేట్. వీరంతా ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. అదేవిధంగా బెస్ట్ సింగరేణియన్ గా బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్ రెడ్డి ఎంపికయ్యారు . ఈ అధికారులను నేడు జరిగే గణతంత్ర వేడుకల్లో సన్మానిస్తారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

**వాంకిడి,జనవరి 25(ప్రజాజ్యోతి ):** వాంకిడి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినిగించుకోవాలని వాంకిడి తహసీల్దార్ కవిత అన్నారు. ఆదివారం 16వ నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం నుండి కస్తూరిబా విద్యార్థులతో, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు, తరంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ కవిత మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరుడు ఓటు వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాటేల్ జోత్స్నా, వాంకిడి గ్రామ సర్పంచ్ చునర్కర్ సతీష్, ఉప సర్పంచ్ దీపక్ ముండే, డిప్యూటీ తాసిల్దార్ ఊర్మిళ, ఆర్ ఐ లు ప్రవీణ్, శైలజ, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ రిజ్వానా రెవె న్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గణతంత్ర వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబాసాహెబ్ చిత్రపటాన్ని పెట్టని వారిపై చర్యలు తీసుకోవాలి ...

**దళిత సంఘం నాయకులతో కలిసి అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రేగొండ కేశవ్ రామ్ మాదిగ డిమాండ్**

**జనవరి 25, సిర్పూర్(టి)నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో దళితసంఘం నాయకు లు, అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, దళిత నాయకులతో కలిసి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ మాట్లాడుతూ గణతంత్ర వేడుకలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాలు 18 నెలలు 11 రోజులు అష్ట కష్టాలు పడి తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి భారతదేశానికి భారత రాజ్యాంగం అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్నిగణతంత్ర వేడుకల్లో కొన్ని ప్రభుత్వ ప్రవేట్ కళాశాలల్లో,పాఠశాలల్లో పెట్ట కుండా అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గణతంత్ర వేడు కల్లో డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని పెట్టని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గణతంత్ర వేడుకల్లో ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ చిత్రపటాలు పెట్టాలని అన్నారు. భారత దేశ రక్షణ కోసం భారత దేశంలోని అన్ని వర్గాలు, అన్ని మతాలు, అన్ని కులాలకు రక్షణ కవచంగా నిలిచిన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజమే తన సంతానం అని దేశ రక్షణ తన బాధ్యత అని తన సంతానాన్ని సైతం త్యాగంచేసిన త్యాగమూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. తన భార్య మరణించిన కూడా లెక్క చేయకుండా పవిత్ర గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశాన్ని అందించినటు వంటి ఆ మహనీయుని చిత్రపటం పెట్టకపోవడం నేరమన్నారు. వారి చిత్రపటాన్ని పెట్టకపోవడం భారత రాజ్యాంగాన్ని, బాబా సాహెబ్ అంబేద్కర్ ని అవమానించడమే అవుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అన్ని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలు నిర్వహించే గణతంత్ర వేడుకల్లో భాగంగా బాబా సాహెబ్ చిత్రపటాన్ని పెట్టాలని కోరారు.





## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**

**మంచిర్యాల, 25, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాబోయే మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకొని 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడ్నాల రవీందర్ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి వెంకటేశ్వరరావు, ఎర్రం తిరుపతి,వేముల గురువయ్య,తోట తిరుపతి, మొగిలి సత్యం,సుమన్,దొమ్మటి అర్జున్ గార్లు మరియు 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, టి.బి.జి.కే ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## MGNREGA పునరుద్ధరణకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రచారం

**కెరమెరి జనవరి 25 ప్రజా జ్యోతి:** రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పంచాయతీల్లో (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) పునరుద్ధరణ కోసం కుంరం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం జైనూర్, కెరమెరి మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.జైనూర్, జంగాం, కెరమెరి మండల గ్రామాలను సందర్శించి సర్పంచులు, ప్రజాప్రతినిధుల తో కలిసిన ఆమె, తీర్మాన ప్రాధాన్యతను వివరించి, అన్ని గ్రామాల ప్రతులు డీసీసీ కార్యాలయానికి పంపాలని కోరారు. వీ+బీ=జు+రా రాజకీయ పార్టీ అంశం కాకుండా, గ్రామీణ ప్రజల ఉపాధి, సంక్షేమానికి సంబంధించినదని స్పష్టం చేశారు. ప్రచారంలో ఆత్రం సుగుణక్కతో నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువ నేతలు పాల్గొన్నారు.

## సమత సైనిక్ దళ్ మార్చ్ ఫాస్ట్

**వాంకిడి,జనవరి 25(ప్రజాజ్యోతి ):** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మార్చ్ పాస్ట్... నేడు జరగబోయే గుణ తంత్ర దినోత్సవ వేడుకలలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్నామని, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ కుమార్, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ ముహూర్కర్, బిఎస్ఐ మండల అధ్యక్షులు దుర్గాజి దుర్గే, బిఎస్ఐ మండల ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్ కుమార్, బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు రోషన్ఉప్రే, డోంగ్రే రమేష్,, శ్యామ్ రావు దుర్గే, సునీల్ కుమార్ దుర్గే, శ్యామ్ రావు, దండోజి దుర్గే, బలవంతరావు ఉప్రే. పాల్గొన్నారు.

